ప్రజాశక్తి

శుక్రవారం 22 డిసెంబరు 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా







విజయవాడలో భిక్షాటన చేస్తున్న అంగన్వాడీలు

అంగన్వాడీల భిక్షాటన



మచిలీపట్నంలో ధర్నాచేస్తున్న అంగన్వాడీలు

(వార్తలు లోపలి పేజీల్లో)



బలోత్సవంలో చిన్నారులు; బహుమతులు అందిస్తున్న ఇంతియాజ్ (కింద)




ఉత్సవం పరిపూర్ణం

ఘనంగా ముగిసిన

ఆరో పిల్లల పండుగ

(పూర్తి వివరాలు 4, 5 పేజీల్లో)





ట్యాబ్‌ల పంపిణీలో మంత్రి జోగి

పేదల పిల్లలకు డిజిటల్ విద్య

- మంత్రి జోగి, కలెక్టర్ డిల్లీరావు
- కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్, బంటుమిల్లి : నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో కెరీర్ పరంగా ఉన్నత అవకాశాలు పొందాలంటే అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్య అవసరమని భావించి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను ఉచితంగా అందిస్తూ పేదల పిల్లలకు కూడా డిజిటల్ విద్యను చేరువచేస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. గురువారం కృష్ణాజిల్లా బంటుమిల్లి ప్రభుత్వ పాఠశాలలో మంత్రి జోగి రమేష్, ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ పటమటలోని జీడీఈటీ మునిసిపల్ ఉన్నతపాఠశాలలో కలెక్టర్ డిల్లీరావు 8వ తరగతి విద్యార్థులకు బైజుస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. బంటుమిల్లి సచివాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మంత్రి జోగి రమేష్ ప్రారంభించారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి జన్మదినం



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు,

(మిగతా 6లో)

రాష్ట్ర మహిళా కబడ్డీ విజేత 'కృష్ణా'

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగరంలోని మహిళా పార్కులో జరిగిన రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీల్లో విజేతగా కృష్ణా జిల్లా జట్టు నిలిచింది. విజేతలకు కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి, మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి బహుమతులను అందజేసారు. ప్రథమ స్థానంలో కృష్ణా జిల్లా నిలవగా ద్వితీయ స్థానంలో విజయనగరం, తృతీయ స్థానంలో విశాఖపట్నం, నాలుగో స్థానంలో గుంటూరు జిల్లా జట్లు నిలిచాయి. మొదటి విజేతకు రూ.50 వేలు, రెండో విజేతకు రూ.40 వేలు, మూడో విజేతకు రూ.30వేలు, నాలుగో విజేతకు రూ.20వేలు చొప్పున నగదు బహుమతితో పాటు ట్రోఫీలను అందజేశారు.



నగదు బహుమతి అందుకుంటున్న కృష్ణా, విజయనగరం జట్టు

జన హృదయాలలో పదిలం... విజయవాడ ఆకాశవాణి కేంద్రం...

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఒక కళా నిలయంగా, ప్రసిద్ధ వార్తా ప్రసార కేంద్రంగా ప్రజల నీరాజనాలందుకుంటున్న విజయవాడ ఆకాశవాణి కేంద్రం ఆవిర్భవించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. 1948 డిసెంబర్ ఒకటవ తేదీన ప్రారంభమైన ఈ కేంద్రం ప్రారంభమైంది. "బహుజన హితాయ, బహుజన సుఖాయ" అన్న లక్ష్యంతో ప్రారంభమైన కేంద్రం ఒక ప్రజాహిత ప్రసార కేంద్రంగా ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తోంది. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో రెవెన్యూ శాఖ మంత్రిగా వ్యవహరించిన కళా వెంకటరావు ఈ కేంద్రానికి శ్రీకారం చుట్టారు. ఆ రోజు నుండి ఈ రోజు వరకు నానాటికీ కొత్త పుంతలు తొక్కుతున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకుంటూ భిన్నత్వంలో ఏకత్వంతో కూడిన మన దేశ సంస్కృతీ సంప్రదాయాలను, చారిత్రక వైభవాన్ని చాటి చెప్పే విభిన్న కార్యక్రమాలను నిష్పాక్షికమైన, విశ్వసనీయమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల హదయాలలో చెరగని ముద్ర వేస్తోంది. సాహితీ, సాంస్కృతిక, నాటక, చలన చిత్ర రంగాలను సుసంపన్నం చేసిన ఎందరో ప్రముఖులను, ప్రతిభా మూర్తులను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత కూడా విజయవాడ ఆకాశవాణి కేంద్రానిదే. బందా కనకలింగేశ్వర రావు, మంగళంపల్లి బాల మురళీకష్ణ, అన్నవరపు

(మిగతా 6లో)



నేడు వజ్రోత్సవ వేడుకలు

ఆకాశవాణి విజయవాడ కేంద్రం 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 22వ తేదీ ఉదయం 10 గంటలకు వజ్రోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు కార్యాలయ అధిపతి, డిప్యూటీత డైరెక్టర్ జనరల్ (ఇ) ఎం.సోమేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా గత 75 సంవత్సరాల్లో ముఖ్య కార్యక్రమాల చిత్రాలను చిత్రమాలికగా రూపొందించిన బ్రోచర్‌ను ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వసుధా గుప్తా ఆవిష్కరిస్తారు. గౌరవ అతిథిగా అడిషనల్ డైరెక్టర్ జనరల్ (ఇ) సౌత్‌జోన్ ఎన్.త్యాగరాజన్ పాల్గొంటారు. 75 వసంతాల పైలాన్‌ను ఆవిష్కరిస్తారు. ఆకాశవాణి విజయవాడ కేంద్రానికి విశేష సేవలను అందించిన జాతీయ పురస్కార గ్రహీతలైన విశ్రాంత ఉద్యోగులను సన్మానించనున్నారు.

కొనసాగిన అంగన్‌వాడీల నిరసనలు


విజయవాడలో భిక్షాటన


జగ్గయ్యపేటలో మానవహారం


తిరువూరులో...

ప్రజాశక్తి-విజయవాడ: సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె గురువారం నాటికి పదో రోజుకు చేరింది. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో విజయవాడలోని బీసెంట్ రోడ్డు, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో అంగన్‌వాడీలు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి కె.కళ్యాణ్, మహిళా విభాగం వి.రాణీ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు, చేతివృత్తిదార్ల సమాఖ్య నాయకులు రామాంజనేయులు తదితరులు లెనిన్ సెంటర్ నుండి ర్యాలీగా వచ్చి అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలిపారు. సమ్మెనుద్దేశించి వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందన్నారు. తక్షణం నాయకులను చర్చలకు పిలిచి సత్వరమే అంగన్‌వాడీల డిమాండ్స్‌ను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సి వస్తోందని హెచ్చరించారు. అనంతరం సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సిహెచ్.శ్రీనివాస్, అధ్యక్షుడు ఎ వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ సుధాకర్, ఇ.వి.నారాయణ, నాయకులు ఎం.ఎన్ పాత్రుడు, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు టి.గజలక్ష్మీ, నాయకులు ఎల్లా రాణి, జైనీ రత్నకుమారి, ఉమాదేవి, కోటేశ్వరమ్మ, శైలజ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు: తాళాలు పగలగొట్టినంత ఈజీగా అంగన్వాడీ కేంద్రాలను నడపలేరని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.సిహెచ్.సుప్రజ అన్నారు. తిరువూరు తహసిల్దార్ కార్యాలయం ముందు గురువారం చెవిలో పువ్వులు పెట్టుకుని అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగనవాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పి.పద్మావతి, ఎన్.నాగమణి, చిట్టెమ్మ, ఉష, సిఐటియు నాయకులు జెట్టి వెంకటేశ్వరరావు, బి.వెంకటేశ్వరరావు, ఆకుల రవి, ఎపి రైతు సంఘం మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద అంగన్‌వాడీలు మానవహారం నిర్వహించారు. సమ్మెకు ప్రజాసంఘాల నాయకులు కోటా కృష్ణ, జె వెంకటరావు, దంతాల వెంకటేశ్వర్లు, దాశరధి భాస్కర్, కరిసే రత్నబాబు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాము, జనసేన పార్టీ నాయకులు బాడిచే రామకృష్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు అంజమ్మ, మధుకుమారి, సువర్చల, విశాలాక్షి, రత్నకుమారి, మేరీ, నాగచంద్రిక, జానమ్మ, ఉమారాణి పాల్గొన్నారు.



ఎన్‌ఎస్‌ఎంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: యన్‌యస్‌ఎం పబ్లిక్ స్కూల్ స్వర్ణోత్సవ వేడుకలలో భాగంగా పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం గురువారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది. వేడుకలను పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ రాయప్పరెడ్డి ప్రారంభించారు. పాఠశాల మొదటి విద్యార్థి ఎస్.జగదీష్ మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎంలో విద్యను అభ్యసించిన ఎంతో మంది విద్యార్థులు నేడు దేశ, విదేశాలలో ఉన్నత స్థానంలో ఉన్నారని తెలిపారు. పాఠశాల ప్రారంభించి యాభైఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా మరలా పాఠశాలలోకి రావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అలాగే పూర్వ విద్యార్థుల సంస్థ ఆధ్వర్యంలో రానున్న కాలంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మొదటి ప్రిన్సిపాల్ బ్రదర్ మాథ్యూ పాల్గొన్నారు.

లైఫ్‌స్టైల్‌లో ప్రత్యేక సేల్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ప్రముఖ ఫ్యాషన్ కేంద్రంగా వెలుగొందుతున్న లైఫ్ స్టైల్ షోరూమ్ పండుగల సందర్భంగా ప్రత్యేక సేల్‌ను గురువారం నుండి ప్రారంభించినట్లు ఎం.జి.రోడ్డు లైఫ్ స్టైల్ షోరూమ్ ప్రతినిధి ఆర్.ఎస్. కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా వినియోగదారులు పండుగల సందర్భంగా లైఫ్‌స్టైల్ ఆఫర్ల కోసం ఎదురుచూస్తుంటారని అటువంటి వారి కోసమే ప్రత్యేకంగా 50 శాతం వరకు రాయితీతో సేల్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. అన్ని ప్రముఖ బ్రాండెడ్ ఫ్యాషన్ వస్త్రాలపై ఈఆఫర్ ఉంటుందని తెలిపారు. వినియోగదారుల వద్ద నుండి స్పందన బట్టి ఇతర బ్రాండెడ్ వస్తువులపై కూడా ప్రత్యేక ఆఫర్లు ప్రకటించనున్నట్లు తెలిపారు.

క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో అరుంధతి సమైక్య యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ టి ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి, బి ఆర్ కే న్యూస్ అడ్వైజర్ మాడుగుల సురేష్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుంధతి యూత్ కి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నేపాక కిషోర్ బాబు, పి అశోక్, ఎం సురేష్, పి తేజష, ఆర్ రాజేష్, ఎం జూబ్లీ, ఏ కిట్టు, ఎం భార్గవ్, అరుంధతి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఇటీవల కాలంలో మోకాళ్ల ఆపరేషన్ చేయించుకున్న మాచినేనిపాలెం గ్రామానికి చెందిన ప్రసాద్‌కు మంజూరైన రూ.1.20 లక్షలు, కంభంపాడు గ్రామానికి చెందిన గూడూరు కృష్ణారెడ్డికి రూ.60 వేలు, కొనతమాత్మకూరు గ్రామానికి చెందిన అజెండ్ల వేణుబాబుకు రూ.1.30 లక్షలు చెక్కులను గురువారం రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న పేదలను అత్యవసరంగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఆదుకుంటుందని అన్నారు.

డ్రైనేజీ పనులు పరిశీలన

ప్రజాశక్తి-నందిగామ: పట్టణంలోని ఆరో వార్డులో తుది దశకు చేరుకున్న మేజర్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ పరిశీలించారు. రూ.60 లక్షల వ్యయంతో చేపట్టిన స్ట్రోమ్ వాటర్ డ్రైనేజ్ పై స్లాబ్ ఏర్పాటు చేసి "వాక్ వే" లా తీర్చిదిద్దిన మున్సిపల్ అధికారులు, స్థానిక కౌన్సిలర్ యాకూబ్ అలీ, కాంట్రాక్టర్ దుబాయ్ కరిముల్లాలను ప్రత్యేకంగా అభినందించారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-భవానీపురం: సెమీక్రిస్మస్ వేడుకలు భవానీపురంలోని ఎన్టీఆర్ జిల్లా వైసిపి కార్యాలయంలో నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు బూదాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం జరిగాయి. ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొని అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు పొలిమెట్ల శరత్, రూపాబాయమ్మ ట్రస్ట్ చైర్మన్ ఎర్రజొన్న విజయలక్ష్మి , దాసీ కెనడీ, కామల్ల జోజి, పాస్టర్ రత్న కిషోర్, ఇందుపల్లి సుభాషిణి, తంగిరాల ప్రమీల పాల్గొన్నారు.



న్యాయవాదుల విధులు బహిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ప్రజల హక్కులను హరించే ఏపీ భూ యాజమాన్య హక్కుల చట్టం 2022ను తక్షణమే రీకాల్ చేయాలని రాష్ట్రంలోని వివిధ కోర్టులలోని న్యాయవాదుల డిమాండ్లలో భాగంగా జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ సభ్యులు గురువారం విధులు బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపాగ కాంతారావు, జెనరల్ సెక్రటరీ మెట్టెల ఆంజనేయులు, మాజీ అధ్యక్షులు బద్దుల వేంకటరామయ్య, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, మాజీ కార్యదర్శిలు శ్రీనివాస్ గౌడ్, దమాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పట్టని ప్రభుత్వాలను సాగనంపాలి

ఎపి రైతు సంఘం జిల్లా మహాసభలో వక్తలు

ప్రజాశక్తి-నందిగామ: దేశానికి వెన్నెముక అయిన రైతుల సమస్యలు పట్టని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సాగనంపాలని పలువురు వక్తలు అన్నారు. ఎపి రైతు సంఘం జిల్లా ప్రథమ మహాసభ గురువారం నందిగామ చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా పాత బస్టాండ్ చౌదరి హోటల్ దగ్గర నుండి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం రైతు నాయకులు సూర్యదేవర నాగేశ్వరరావు విగ్రహానికి పూలమాలలు వేశారు. ఎపి రైతు సంఘం పతాకాన్ని సీనియర్ నాయకులు మునగచెర్ల గ్రామ సర్పంచ్ పొంగులూరి నర్సింహయ్య ఆవిష్కరించారు. సభకు వీరులపాడు గ్రామ మాజీ సర్పంచ్ వట్టి కొండ చంద్రమోహన్ అధ్యక్షత వహించగా ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీపీ ప్రసాద్, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, సిపిఐ జిల్లా కార్యదర్శి ధోనెపూడి శంకర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలు అవలంభిస్తోన్న రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరిగింది. గౌరవ సలహాదారులుగా వట్టి కొండ చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శిగా చుండూరు వెంకట సుబ్బారావు, అధ్యక్షులుగా మల్నీడి ఎలమందరావు, గౌరవాధ్యక్షులుగా తూము కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా, ఉన్నం సాంబశివరావు, పోల్నీడి నాగభూషణం, పద్మాల వెంకటేశ్వరరావు, కార్యదర్శులుగా పత్రి హరికృష్ణ, నృసింహాద్రి వనమాలి, పేర్నా వెంకటరమణ, కోశాధికారిగా మేకల డేవిడ్ లతో పాటుగా 17 మందితో నూతన కమిటీ ఎన్నికైంది.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కంచికచర్ల: గండేపల్లి సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షుడు మట్టా శ్రీనివాసరెడ్డి గురువారం ప్రారంభించారు. పొలాల్లో రైతులు ధాన్యం ఆరబోసిన కళ్ళాల వద్దకే వెళ్లి కొనుగోలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని గండేపల్లి, కీసర, పెండ్యాల 1, పెండ్యాల 2, వేములపల్లి ఆర్బికె ల పరిధిలోని రైతులు ధాన్యాన్ని విక్రయించి కేంద్రం ప్రకటించిన మద్దతు ధర పొందాలన్నారు.

అడుసుమల్లి వర్ధంతి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ కాకానీ వెంకటరత్నం కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు అడుసుమల్లి సూర్యనారాయణరావు 38వ వర్ధంతి గురువారం జరిగింది. కళాశాల ప్రాంగణంలో అడుసుమల్లి సూర్యనారాయణరావు కాంస్య విగ్రహానికి విద్యార్థులు, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్షులు యర్రంరెడ్డి బాబూరావు, ఉపాధ్యక్షులు ఉమామహేశ్వర గుప్తా, వివిఎస్‌ఆర్‌కె ప్రసాద్, భానుప్రసాదు, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గణిత అష్టావధానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని చేగు విద్యాలయంలో ప్రపంచ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 136వ జయంతిని పురస్కరించుకొని గురువారం గణిత అష్టావధానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తాడేపల్లి సోమేశ్వరరావు, కొత్తమాసు మల్లికార్జున రావు, శ్రీమతి పెనుగొండ రాజీవ్, ప్రిన్సిపల్ అర్ నరసింహ రావు పర్యవేక్షించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మాథ్స్ ఉపాధ్యాయులు ఆరని, పి వాణి కుమారి, ఎస్ గిరీష్, జి చిరంజీవి, స్వర్ణలత తదితరులు నిర్వహించారు.

క్రీడా దినోత్సవం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని ధర్మవరపాడు తండా గ్రామ సమీపంలోని రాంకో సిమెంట్స్ సేతు రామమ్మల్ విద్యా మందిర్‌లో గురువారం వార్షిక క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాంకో సిమెంట్ ప్రెసిడెంట్ ఆశిష్ కుమార్ శ్రీవత్సవ, పాఠశాల ప్రిన్సిపాల్ శానం ఏలేశ్వరం, కరస్పాండెంట్ పరూక్ మహమ్మద్ పాల్గొన్నారు.

మండల స్థాయి చెకుముకి పోటీలు

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : రెడ్డిగూడెం గీతాంజలి హైస్కూల్‌లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ జరిగింది. ఈ కార్యక్రమంలో గీతాంజలి హైస్కూల్ కరస్పాండెంట్ కె కోటిరెడ్డి, కూనపరాజుపర్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు గంగిరెడ్డి ప్రసాదు, నాగులూరు హైస్కూల్ ఉపాధ్యాయులు చలపతిరావు, జగన్మోహన్ రెడ్డి, రాఘవేంద్రరావు, శ్రీను పాల్గొన్నారు.

తిరువూరు: జెవివి ఆధ్వర్యంలో తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మండల స్థాయి చెకుముకి పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు ఎం.హర్కిబుష్ణ, ఎం.సుధాకర్, కె.పాపారావు, డి.సుదర్శన్ పాల్గొన్నారు. విజేతలకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ వల్లభనేని రవీంద్ర అందజేశారు.

ఎం.కొండూరు: కంభంపాడు జడ్పీ పాఠశాలలో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జడ్డు ఆదిశేషు, జెవివి ప్రధాన కార్యదర్శి ఎల్ గంగాధర్, మండల అధ్యక్షులు ఎస్ రామ్ కుమార్, పి.లీల పాల్గొన్నారు.

గంపలగూడెం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 12 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి బి సైదులు, కోశాధికారి పి కృష్ణయ్య, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పి ఏడుకొండలు, హెచ్ఎం బి కిరణ్ వసంతరావు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాలలో పోటీలు నిర్వహించారు. బహుమతి ప్రదానోత్సవ సభకు జెవివి జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపిపి పాలడుగు జ్యోత్స్న, విద్యాశాఖ అధికారి చెరుకూరి పుష్పలత, డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల కరస్పాండెంట్ నదీప్ పాషా, డైరెక్టర్ డాక్టర్ అన్వరుల్లా, కొండపల్లి శాఖ అధ్యక్షులు ఎస్ నాగరాజు, కార్యదర్శి ఎస్కె సర్దార్ సాహెబ్, కోశాధికారి చేతన్ మురళి పాల్గొన్నారు.


తిరువూరులో...


ఇబ్రహీంపట్నంలో...

భూహక్కు చట్టం తక్షణమే రద్దు చేయాలి : కొల్లు

ప్రజాశక్తి కలక్టరేట్,(కృష్ణా) : ప్రజా వ్యతిరేక కొత్త చట్టం తక్షణమే రద్దు చేయాలనీ మచిలీపట్నం జిల్లా కోర్టు ఎదుట మహిళా న్యాయ వాదులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర గురువారం సంఘీభావం తెలియ జేశారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ నూతన చట్టం ఏకపక్షంగా రాత్రికి రాత్రి తీసుకురావడంతో దీన్ని చీకటి చట్టంగా అభివర్ణించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు తుంగల హరిబాబు, మాజీ ప్రభుత్వ న్యాయవాది అజమతున్నిస, మహిళా న్యాయవాది రమాదేవి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, కార్యదర్శి కొట్టే రఘురాం, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పి. దేవేంద్ర కుమార్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మండల దుర్గాప్రసాద్, రావి వెంకట్రావు పుప్పాల ప్రసాదు, సి.డి.ఎన్ ప్రసాదు, ఏ .సత్యనారాయణ కమ్మిలి విజయకుమార్, డి. పోతురాజు, పుప్పాల వెంకటరావు సిద్ధినేని సాయిబాబు, జి.వి.ఎల్ నరసింహారావు, గరిమెళ్ళ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొని ఉద్యమానికి మద్దతు పలికారు. గురువారం జరిగిన మహిళ న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలశిబిరంలో, కపామని, జగతి, చిత్ర లావణ్య, సర్వ లలిత కుమారి, వేమూరి మనీ, జి.రమాదేవి, క్రాంతి నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గుడివాడ : న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహారదీక్ష గురువారం 4వ రోజుకు చేరుకుంది. స్థానిక



గుడివాడలో...

ఏలూరురోడ్డులోని కోర్టు సముదాయం వద్ద బార్ అసోసియేషన్, న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను చేపాట్టారు. న్యాయవాదులు బివి కల్పనాదీప్తి, సిహెచ్ ప్రమీలాదేవి, కె దయామణి, లక్ష్మీసౌమ్య, బి నాగేంద్రమణి, జయసాయి మేఘన, ఎం చిన్మయి రాజరాజేశ్వరి, హైమావతి, వీరనారాయణమ్మ తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

'బ్రేకింగ్ ద సైలెన్స్' గ్రంథ ఆవిష్కరణ

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : సమకాలీన సామాజిక అంశాలు పై రచనలు చేసి ప్రతిష్టాత్మక నోబెల్, బుకర్ ప్రైజ్ లను గెలుచుకున్న ఆలిస్ మన్రో పై పరిశోధన చేయడం హర్షణీయం అని కృష్ణా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి పేర్కొన్నారు.పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సీనియర్ లెక్చరర్ డా హసిం రచించిన బ్రేకింగ్ ద సైలెన్స్ పరిశోధక గ్రంథంను ఆచార్య జి జ్ఞానమణి గురువారం ఆవిష్కరి ంచారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ దురదష్టావశాత్తూ తన చూపు కోల్పోయిన పరిస్థితుల్లో కూడా డా హాసిం తన పరిశోధనా విషయంలో కొత్త లోతులను చూడగలిగారు అని ప్రశంసించారు. రిజిస్ట్రార్ డా పి వీర బ్రహ్మాచారి,ప్రధానాచార్యులు ఆచార్య సుందర కష్ణా, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమారీ, ఆంగ్ల విభాగం ఆచార్యులు దిలీప్ పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాలు

ప్రజాశక్తి-గన్నవరం : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకముఖి మండల స్థాయి సైన్స్ సంబరాలు గురువారం గన్నవరం స్రవంతి హై స్కూల్‌లో నిర్వహించారు. ఈ పరీక్షల యందు గన్నవరంతోపాటు ఉంగుటూరు మండలంలోని విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గన్నవరం స్రవంతి హై స్కూల్ ప్రిన్సిపాల్ కొమ్మినేని రామకష్ణ మాట్లాడారు. చెకుముకి కన్వీనర్ షేక్ ఇమామ్, డిస్ట్రిక్ట్ సైన్స్ కోఆర్డినేటర్ శ్రీమతి పద్మావతి మరియు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విజేతలకు రామకష్ణ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

బ్రాహ్మణి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి జన్మదిన వేడుకలను రాష్ట్ర ప్రధాన తెలుగు మహిళ కార్యదర్శి, మూల్పూరి సాయి కల్యాణి ఘనంగా నిర్వహించారు. గురువారం బాపులపాడు మండలం, హనుమాన్ జంక్షన్‌లోని ఆశాజ్యోతి మానసిక వికలాంగుల సంక్షేమ ఆశ్రమంలో మానసిక వికలాంగుల సమిక్షంలో కళ్యాణ్, టీడీపీ నేతలు కేక్ కట్ చేసి నారా బ్రహ్మణికి శుభాకాంక్షలు తెలియజేశారు. సాయి కల్యాణి అద్వర్యంలో వికలాంగులుకు దుస్తులు, స్వీట్లు పంపిణీ చేశారు.

సిఎం జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ ::బాపులపాడు మండలం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హనుమాన్ జంక్షన్ లో నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వేలేరు, మల్లవల్లి, కాపులపాడు, బండారు గూడెం, బొమ్ములూరు, కొయ్యూరు, కానుమోలు, తిప్పనగుంట, తదితర గ్రామాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఏపీ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ నక్కగాంధీ, అవిర్నేని శేషగిరిరావు, ఎంపీపీ నగేష్, ఎర్రంచెట్టి రామాంజ నేయులు, జడ్పిటిసి కొమరవల్లి గంగాభవాని, సర్పంచ్ సరిపల్లి కమల కిరణ్ ,బాపులపాడు పిఏసిఎస్ అధ్యక్షులు దయ్యాల విజయ నాయుడు, పాల్గొన్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ :** మచిలీపట్నంలోని స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్ నందు ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 2 వ డివిజన్ కోర్పొరేటర్ పారింకాయల విజయ్ ఆధ్వర్యంలో పలు అభివద్ధి కార్యక్రమములకు యువ నాయకులు పేర్ని కష్ణమూర్తి (కిట్టు) శంఖుస్థాపన చేశారు. నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ,మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ ,డిప్యూటీ మేయర్లు మాడపటి విజయలక్ష్మి పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక శరత్ థియేటర్ ఆవరణలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి పుట్టిన రోజు వేడుకలను వైకాపా నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి యువత ఆధ్వర్యంలో రక్తదాన శిభిరాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం రక్తదాన శిభిరంలో 50 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), వైకాపా పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి, నందివాడ ఎంపీపీ పెయ్యాల ఆదాం, వైసిపి యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, రాష్ట్ర కార్యదర్శి అద్దేపల్లి పురుషోత్తం పాల్గొన్నారు. **ప్రజాశక్తి గూడూరు :** గూడూరు మండలంలో పలు గ్రామాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గూడూరు పి ఎ సీ ఎస్ లో కేడీసీసీ జిల్లా డైరెక్టర్ తలుపుల వెంకట కష్ణారావు, గూడూరు జడ్పిటిసి వేముల సురేష్ రంగబాబు, గూడూరు సర్పంచ్ లింగం సులోచనారాణి పాల్గొన్నారు. **ప్రజాశక్తి గుడ్లవల్లేరు** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు


హనుమాన్‌జంక్షన్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు

మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్సార్ జిఐసి విద్యార్థులచే ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గుడ్లవల్లేరు, కౌతరం ప్రధాన సెంటర్లలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు పాలేటి చంటి ,యువజన నాయకులు గుదే రవి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి మోపిదేవి:** మోపిదేవి మండల పరిధిలోని ఉత్తర చిరువోలు లంక గ్రామంలోని గ్రామ సచివాలయ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పంచాయితీ సర్పంచ్ చింతా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సచివాలయం ఎదుట ఏర్పాటు చేసిన కేకును సీనియర్ ఉపాధ్యాయులు అడపా గురవయ్య, సర్పంచ్ లు చింతా శ్రీను, కొలసాని వెంకటకష్ణ లు కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకుంటూ ముఖ్యమంత్రి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.**ప్రజాశక్తి-అవనిగడ్డ:** అవనిగడ్డ జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ(లచ్చి) జన్మదిన వేడుకలు గురువారం రాత్రి వైసీపీ పార్టీ కార్యాలయం వద్ద ఘనగ నిర్వహించారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లక్ష్మీనారాయణ చేత కేక్ కట్ చేయించి ఆయనకు ఎమ్మెల్యే కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి దేవి, కోడూరు జడ్పిటిసి యాదవ రెడ్డి, సత్యనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** మండల అభివద్ధి కార్యాలయంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేకులు కట్ చేసి మిఠాయిలు పంచారు. పమిడిముక్కల మండల అధ్యక్షులు ఎలమంచిలి గణేష్, సొంటి వెంకటేశ్వరరావు, పాతూరి చంద్రపాల్, మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య అగ్నిపర్రు సర్పంచి కోట మణిరాజ్, మన్నె కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి-ఉయ్యూరు : తుపాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు నీటమునిగి మొలకెత్తిన, కుళ్ళిన ధాన్యం వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతు సంఘం నాయకుడు అన్నేసుబ్బారావు డిమాండ్ చేశారు. తుఫానుకు ధాన్యం, వరిపనలు తడిసి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, మొలకెత్తిన, తడిసిన ధాన్యం మద్దతు ధరతో కొనుగోలుచేసి ఆదుకోవాలని కోరుతూ కాటూరులో సచివాలయ ఇన్చార్జ్ కళ్యాణ్కుఉ గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తేమ 22 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. రాజేశ్, సజ్జా సత్యనారాయణ, అన్నమ య్య వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల :** ఘంటసాల మండల పరిధిలో మించాన్ తుఫాన్ వల్ల నష్టపోయిన వాస్తవ సాగుదారులైన కౌలురైతులను గుర్తించి పంటనష్టం, పంటల బీమా ఇవ్వాలని, పంట నష్టపరిహారం ఎకరాకు 25000 రూపాయలకు పెంచాలని, తడిసిన ధాన్యం 22 శాతం వరకు తేమ శాతం సడలించి కొనుగోలు చేయాలని, తక్షణం మురుగ ఃనీరు బయటకు వెళ్ళేలా కాలువలను ఆదునీకరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మండల వ్యవసాయ శాఖ అధికారి కే మురళి కష్ణకు గురువారం వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వాకా రామచంద్రరావు, భలే రమేష్, భలే చింతయ్య, తైలం సీతారామరాజు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం** తుఫాన్ వల్ల తడిసి రంగు మారిన ధాన్యాన్ని నిబంధనలు సడలించి కొనుగోలు చేయాలని కోరుతూ ఏపీ రైతు సంఘం, కౌలు సంఘం నాయకులు వ్యవసాయ శాఖ అధికారులకు గురువారం వినతి పత్రం సమర్పించారు. రైతు సంఘం మండల కార్యదర్శి సూరగాని సాంబశివరావు, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు టి వి. లక్ష్మణస్వామి, బేతా శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కే. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** తుఫాన్ ప్రభావానికి నష్టపోయిన పంటలక నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ రైతుసంఘం ఆధ్వర్యంలో బంటుమిల్లి మండలంలో బంటుమిల్లి, ములపర్రు మల్లేశ్వరం ,పెందుర్రు, నాగేశ్వరరావు పేట, ఆముదాలపల్లి, మలపరాజు గూడెం సచివాలయంలో అర్జీలు అందజేశారు. అట్లాగే కత్తివెన్ను మండలంలో కూడా నీలిపూడి ఎండపల్లి చిన్న పాండ్రాక సచివాలయంలో అర్జీలు అందజేశారు. కృష్ణాజిల్లా రైతు సంఘ కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు, బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్ రైతు సంఘం సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్దన్ రావు, దూసనపూడి పరందామయ్య పాల్గొన్నారు

28న ధర్నాను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈనెల 28న కార్మిక సంఘాల ఆధ్వర్యం లో కలెక్టరేట్ల వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్లపల్లి వేణుగోపాలరావు పిలుపునిచ్చారు. గురువారం అవనిగడ్డలోని ఎన్జీవో హెూం లో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేణుగోపాలరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బిల్డింగ్ వర్కర్స్ కి ఎటువంటి క్లైములు గాని ఇవ్వలేదని విమర్శించారు. అనేక పోరాటాలు చేసి సంపాదించుకున్న బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ యొక్క సంక్షేమ బోర్డుని 12 14 మెమోని తీసుకొచ్చి రద్దు చేయడం బిల్డింగ్ వర్కర్స్ కి చేసిన ద్రోహం అవుతుందని విమర్శించారు. ముత్యాల రామకష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కరీముల్లా, చల్లపల్లి మండల నాయకులు నేరుసు నాగేశ్వరరావు, బొందలపాటి నరేంద్ర, అవనిగడ్డ నాయకులు బుర్ర శ్రీనివాసరావు, మండల నాయకులు సిరివెళ్ల రాజశేఖర్ పాల్గొన్నారు



సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి చల్లపల్లి : భగవంతుడు చెప్పే మొదటి మాట భయపడకుము అని అందరూ ధైర్యంతో ముందుకు సాగినప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ అన్నారు. చల్లపల్లిలోని విజయ క్రాంతి కళాశాలలో గురువారం సాయంత్రం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ దుట్టా శివరామ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సభలో వేములపల్లి సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినిలు ఆలపించిన పలు గీతాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సిసి కెమెరాల ఏర్పాటు

ప్రజాశక్తి - గుడివాడ : పట్టణంలో జరిగే అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టేం దుకు సిసి కెమేరాలు ఎంతగానో ఉపయోగపడతాయని గుడివాడ డిఎస్పి పి. శ్రీకాంత్ పేర్కొన్నారు. స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ వద్ద 2టౌన్ పోలీసు, ఆర్‌టిసి, ట్రాఫిక్ పోలీసులు అవుట్ పోస్టులో ఏర్పాటు చేసిన 7 సిసి కెమేరాలను డిఎస్పి శ్రీకాంత్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే గుడివాడ బస్టాండ్ సమీపంలో దొంగతనాలు, ఇతరత్రా అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ఏడు సిసి కెమేరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రద్దీగా ఉండే ఆర్టీసీ బస్టాండ్ అంతా కూడా కెమేరాల నిఘా పర్యవేక్షణలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సిఐ తులసీధర్, ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ రావు, అసిస్టెంట్ ఆర్టీసీ మేనేజర్, కంట్రోలర్ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-చల్లపల్లి. చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ శివారు సాలిపేటకు చెందిన తోట అశోక్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం జనసైనికులు వైసీపీలో చేరగా అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు సీరం వెంకట సత్యనారాయణ, వక్కలగడ్డ సర్పంచ్ వల్లూరి ఉమా, చల్లపల్లి పి ఎస్ ఎస్ అధ్యక్షుడు ఫణి తదితరులు పాల్గొన్నారు


ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
శుక్రవారం
22 డిసెంబర్ 2023






ఓటమే విజయానికి తొలిమెట్టు

అమరావతి బాలోత్సవం ముగింపు సభలో వక్తలు



మాట్లాడుతున్న కొత్తగూడెం బాలోత్సవం వ్యవస్థాపకులు వాసిరెడ్డి రమేష్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఓటమే విజయానికి తొలిమెట్టు అని, విద్యార్థులందరూ సృజనకారులేనని పలువురు వక్తలు అన్నారు. గత మూడు రోజుల నుంచి జరిగిన అమరావతి బాలోత్సవం ఆరో పిల్లల పండుగ ముగింపు కార్యక్రమం గురువారం మొగల్‌రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో జరిగింది. ఈ సందర్భంగా సెర్ప్ సీఈవో ఎ.ఎం.డి.ఇంతియాజ్ మాట్లాడుతూ ఆట, పాట, నృత్యం, చిత్రం వంటి అన్నింటిని పరీక్షల్లాగానే ఎదుర్కోవాలని సూచించారు. ఇటువంటి పోటీలు ఎక్కడ జరిగినా పాల్గొనాలని అప్పుడే విద్యార్థుల్లోని ప్రతిభా పాటవాలు బయటకు వస్తాయన్నారు. కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఎన్నో అద్భుతమైన శక్తి సామర్థ్యాలు దాగి ఉంటాయని వాటిని వెలికితీయడానికి బాలోత్సవ్ ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. విద్యార్థులు కష్టపడేతత్వం అలవర్చుకోవాలన్నారు. క్రమశిక్షణతో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా నేర్చుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. కొత్తగూడెం బాలోత్సవ్ వ్యవస్థాపకులు డాక్టర్ వాసిరెడ్డి రమేష్ మాట్లాడుతూ 1991లో కొత్తగూడెంలో బాలోత్సవాన్ని నిర్వహించామన్నారు. అమరావతి బాలోత్సవ్ ఆధ్వర్యంలో నేడు రాష్ట్రవ్యాప్తంగా 40 చోట్ల నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. కెనరా బ్యాంకు ఏజిఎం మల్లిఖార్జునరావు మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతి కోసం భవిష్యత్తులో నిర్వహించబోయే కార్యక్రమాలకు తాము పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రముఖ పారిశ్రామికవేత్త బాయన వెంకట్రావు మట్లాడుతూ విద్యార్థులు గెలుపు, ఓటములు కాదని ప్రతి ఒక్కరూ ఈ పోటీల్లో పాల్గొనడం ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా విజేతలకు నిర్వాహకుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి బాలోత్సవ్ కార్యదర్శి కొండలరావు అధ్యక్షత వహించగా బాలోత్సవ్ అధ్యక్షులు ఎస్.పి.రామరాజు, గౌరవాధ్యక్షులు చలువాది మల్లిఖార్జునరావు, ఉపాధ్యక్షులు డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డాక్టర్ వెన్నా వల్లభరావు, గోళ్ల నారాయణరావు, శాతవాహన కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ వి.సాంబిరెడ్డి, డాక్టర్ రావెళ్ల శ్రీనివాసరావు, డాక్టర్ ఎస్.విద్యాకన్నా, జి.జ్యోత్స్న, ఎంబివికె కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ, యువి రామరాజు, కొల్లూరి వెంకట్, అరవింద స్కూల్ కరస్పాండెంట్ ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.




బాయన వెంకట్రావు



కొండలరావు



ఆంజనేయులు



రవీంద్ర



ఐజాక్ న్యూటన్



ఇంద్రాణి





బహుమతి అందజేస్తున్న కెనరా బ్యాంకు ఎజిఎం మల్లికార్జునరావు



















ఉత్సవం పరిపూర్ణం

- అమరావతి బాలోత్సవంలో ప్రతిభ చాటిన చిన్నారులు
- ఘనంగా ముగిసిన ఆరో పిల్లల పండుగ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

గత మూడు రోజుల నుంచి జరుగుతున్న అమరావతి బాలోత్సవం ఆరో పిల్లల పండుగ గురువారంతో పరిపూర్ణమైంది. విద్యార్థినీ, విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు మంచి స్కిల్స్ పెంపొందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ పోటీలలో వేలాది మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 11,500 మంది విద్యార్థులు 200 విద్యా సంస్థల నుండి పాల్గొన్నారు. వీరికి 39 అకడమిక్, 16 కల్చరల్ విభాగాలలో పోటీలను నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగిన పలు సాంస్కృతిక పోటీలతో పాటు అకడమిక్ విభాగాలలో ప్రదర్శనాంశాలను, సందర్శకులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, నగర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని తిలకించారు. ఒకే చోట 55 అంశాలలో పోటీలను నిర్వహించడంతో పాటు పోటీల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించడం పట్ల పలువురు నిర్వాహకులను అభినందించారు. ముఖ్యంగా సైన్స్ ప్రదర్శన, మట్టితో బొమ్మలు, బెస్ట్ ఫ్రం వేస్ట్‌తో తయారు చేసిన వివిధ రకాలైన నమూనాలు విద్యార్థుల సృజనాత్మతకు అద్దం పట్టాయి. చివరి రోజు గురువారం పద్మవిభూషన్ ఎం.ఎస్.స్వామినాథన్ వేదికపై నిర్వహించిన జానపద నృత్యాలు విశేషంగా అలరించాయి. ఫ్యాన్సీడ్రస్ సబ్ జూనియర్స్, రైమ్స్ తెలుగు, ఇంగ్లీషు విభాగాలలో పోటీలను నిర్వహించారు. మట్టితో విద్యార్థులు వివిధ రకాలైన బొమ్మలను తయారు చేశారు.









ప్రజాశక్తి బుక్‌స్టాల్

బాలోత్సవ్ విజేతలు ...

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అమరావతి బాలోత్సవం ఆరో పిల్లల పండుగ విజేతల వివరాలను నిర్వాహకులు ప్రకటించారు. **సైన్స్ ఎగ్జిబిషన్** సీనియర్స్ విభాగంలో కె.ధోనీ (కుమార్ ఇంగ్లీషు మీడియం స్కూల్ నూజివీడు), కె.వరుణ్ కార్తీక్ (కాకతీయ ఇంగ్లీషు మీడియం స్కూల్ రామలింగేశ్వరనగర్), బి.నందిని (జిల్లా పరిషత్ స్కూల్ రామవరప్పాడు), జూనియర్స్ విభాగంలో పి.హర్నవ్ (కాకతీయ ఇంగ్లీషు మీడియం స్కూల్ రామలింగేశ్వరనగర్), పి.కార్తికేయ (నవోదయ ఇంగ్లీషు మీడియం స్కూల్ మాచవరం), గోపిక కృష్ణ (సెయింట్ జాన్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ ఎం.జి.రోడ్డు) వరుసగా మొదటి మూడు స్థానాలు సాధించారు.

తెలుగులో మాట్లాడటం సీనియర్స్ విభాగంలో జాహ్నవి (అభ్యాస విద్యాలయం గుణదల), కె.మధుమతి (నవోదయ ఇంగ్లీషు మీడియం స్కూలు మాచవరం), ఎన్.నాగశ్రీ (పివికెఆర్ఎం కుమార్ హైస్కూల్ నూజివీడు), **లఘునాటిక** కుమార్ ఇంగ్లీషు మీడియం స్కూల్, శ్రీవిద్య హైస్కూల్, నవోదయ ఇంగ్లీషు మీడియం స్కూల్ మాచవరం మొదటి మూడు స్థానాలు సాధించాయి. **విచిత్ర వేషధారణ** ఎన్.వేదశ్రీ (శ్రీ విద్య హైస్కూల్ నందిగామ), ఎస్.కె. హమీరా ఫాతిమా (లిటిల్ బడ్స్ యుపి స్కూల్ నందిగామ), జి.వెంకటరెడ్డి (కుమార్ హైస్కూల్ నూజివీడు), **క్లాసికల్ డ్యాన్స్** సీనియర్స్ విభాగంలో ఎం.భావన (శ్రీ విజ్ఞాన విహార స్కూల్ ఎస్ఎన్‌పురం), వై.వెంకట సాయి సృజన (విపిఎస్ పబ్లిక్ స్కూల్ మొగల్‌రాజపురం), జి.పరిమళ (మాంటిస్సోరి స్కూల్ గుడివాడ), **కోలాటం** సీనియర్స్ విభాగంలో శ్రీ విద్య హైస్కూల్ నందిగామ , పివికెఆర్ఎం కుమార్ ఇంగ్లీషు మీడియం స్కూల్ నూజివీడు, స్రవంతి హైస్కూల్ గన్నవరం, **దేశభక్తి గీతాలాపన** సీనియర్స్ విభాగంలో విబిఎస్ పబ్లిక్ స్కూల్ మొగల్‌రాజపురం, శ్రీ విద్య ఇంగ్లీషు మీడియం స్కూల్ నందిగామ , కుమార్ ఇంగ్లీషు మీడియం స్కూలు నూజివీడు,

తెలుగులో మాట్లాడటం జూనియర్స్ విభాగంలో అపురూప మేఘన (విపిఎస్ పబ్లిక్ స్కూల్ మొగల్‌రాజపురం), ఎన్.వర్షిణి (కుమార్ ఇంగ్లీషు మీడీయం స్కూల్ నందిగామ), నిఖిల (శ్రీ కృష్ణవేణి ఇంగ్లీషు మీడియం స్కూల్ పటమట), **కథలు చెప్పడం** సిహెచ్.రామ అశ్రిత (శ్రీ మేథ ఇంగ్లీషు మీడియం స్కూల్ రామవరప్పాడు), ఇ.గమ్యశ్రీ (నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్), టి.పూజిత (వివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ ప్రసాదంపాడు) విజయం సాధించారు. **చిత్రలేఖనం** సబ్ జూనియర్స్ విభాగంలో ప్రియా జైన్ (విపిఎస్ స్కూల్ మొగల్‌రాజపురం), ఓ.రౌషిక (ఎన్ఎస్ఎం స్కూల్ పటమట), ఎస్.ప్రతీక (కుమార్ ఇంగ్లీషు మీడియం స్కూల్ నూజివీడు), **వ్యాసరచన తెలుగు** జూనియర్స్ విభాగంలో ఎం.రామతులసి (కుమార్ ఇంగ్లీషు మీడియం స్కూల్ నూజివీడు), కె.లిపిక (పివికెఆర్ఎం ఇంగ్లీషు మీడియం స్కూల్ నూజివీడు), కె.దేవిక (విపిఎస్ స్కూల్ మొగల్‌రాజపురం), సీనియర్స్ విభాగంలో ఎస్.సన్నుతి (స్రవంతి హైస్కూల్ గన్నవరం), ఎస్.వనజ (త్రివిధ ఇంగ్లీషు మీడియం స్కూల్ నూజివీడు), బి.శ్రీహర్ష (పివికెఆర్ఎం కుమార్ స్కూల్ నూజివీడు) వరుసగా మొదటి స్థానాలు సాధించారు.







ఎన్నికల ప్రక్రియపై సమీక్షకు ఏర్పాట్లు పూర్తి

నేడు ఢిల్లీ నుంచి ఇసిఐ బందం రాక

ప్రజాశక్తి - విజయవాడ : ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024, ఎన్నికల సన్నద్ధత కార్యకలాపాలపై శుక్రవారం నుంచి రెండురోజులపాటు అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో జరిగే సమీక్ష సమావేశం ఏర్పాట్లను రాష్ట్ర ఎన్నికల బృందం గురువారం పరిశీలించింది. నగరంలోని హోటల్ నోవాటెల్‌లో దీనికి సంబంధించి పూర్తిస్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ, ఎన్నికల నిర్వహణకు సన్నద్ధత కార్యకలాపాలపై రెండు రోజులపాటు జరిగే సదస్సు ఏర్పాట్లను రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) ముఖేష్ కుమార్‌మీనాతో కలిసి ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు పరిశీలించారు. సమావేశానికి ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు, డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు సహా మొత్తం ఏడుగురు ప్రతినిధుల బందం న్యూఢిల్లీ నుంచి రానుంది. జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులు ఎస్ఎస్ఆర్-2024 కార్యకలాపాలు, ఎన్నికల నిర్వహణ ప్రణాళిక తదితరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.



సీటింగ్, అడ్రెసింగ్ సిస్టమ్, భద్రత, భోజన, వసతి తదితరాలకు ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ ఎస్.డిల్లీరావు వెల్లడించారు. ఏర్పాట్ల పరిశీలనలో జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, డీఆర్‌వో ఎస్‌వీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



బేతెస్థలో సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని 31వ డివిజన్ ముత్యాలపాడు అంబేద్కర్ కాలనీలో గల బేతెస్థ ప్రార్థన మందిరంలో గురువారం గురువారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కాపరి రెవరెండ్ పి.ఎస్.విద్యాసాగర్ పర్యవేక్షణలో చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. అనంతరం భోజన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో బేతెస్థ ప్రార్థన మందిరం సంఘస్తులు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాన్సులు వేసిన ప్రతి ఒక్కరికీ బహుమతులు అందజేశారు.

'ఠాగూర్'లో సిఎం జగన్ జన్మదిన వేడుకలు

పజాశక్తి - విజయవాడ : గవర్నర్‌పేటలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో గురువారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఉమ్మడి కష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం జగన్ విద్యార్థులకు, విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారని, పాఠశాలలను అభివద్ధి చేస్తున్నారని, గ్రంథాలయంలో చదువుకుంటున్న ఎంతోమంది పేద విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలను అందిస్తూ సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. అందరికీ విద్యనందిస్తూ ఎంతో గొప్పగా వ్యవస్థను మార్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ పిలుపు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : యువత రాజకీయాల్లోకి రావాలని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ధన, కుల, వంశపారంపర్య రాజకీయాలకు స్వస్తి పలకాలన్నారు. నగరంలోనిఐలాపురం కన్వెన్షన్ హాలులో గురువారం సాయంత్రం "అర్ధరాత్రి ఆలోచన" అనే వినూత్న కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ప్రజా సంఘాలు, రైతులు, వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులతో రాత్రంతా చర్చలు జరిపారు. అర్ధరాత్రి స్వాతంత్ర్యం వచ్చిన దేశంలో ప్రధాన సంఘటనలన్నీ అర్ధరాత్రే జరిగాయని గర్తుచేశారు. అందుకే అర్ధరాత్రి మేల్కొని సమస్యలు తెలుసుకుంటున్నానని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వాలు లేవని అసహనం వ్యక్తం చేశారు. రాజనీతి శాస్త్రాన్ని రాజకీయ శాస్త్రంగా మార్చి ప్రస్తుత రాజకీయ నాయకులు కుటుంబ పాలనకు పాల్పడుతున్నారన్నారు. ఓటర్లను చైతన్యపరిచి ప్రస్తుత రాజకీయాలను సంస్కరించాల్సిన తరుణమిదేనని అన్నారు. పరిపాలనా విభాగాల్లో పనిచేస్తున్న అధికారులంతా అన్ని ఫైళ్లను ఆన్లైన్ ద్వారా వెబ్సైట్లో పెట్టాలని, ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులైనప్పుడు పరిపాలనలో ఏం జరుగుతుందనేది ప్రజలకు తెలియాలని అన్నారు. అంతేకాకుండా అవినీతికి అవకాశంలేని ప్రభుత్వాల ఏర్పాటుకు చట్టాలు చేయాలన్నారు. మేనిఫెస్టోలను ప్రజలే నేరుగా తయారుచేసి వాటిని అమలు చేయగలిగే నాయకులను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలని కోరారు. భారత రాజకీయ వ్యవస్థలో పలురకాల మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు రాజకీయం అంటే యువత అసహ్యించుకుంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల రాజకీయాలను బాగు చేయాలంటే రాజకీయాలలోకి దిగక తప్పదన్నారు. తెలంగాణా రాష్ట్రం కొల్లాపూర్ నియోజకవర్గంలో పోటీచేసిన శిరీష అనే బర్రెలక్కకు అందుకే తాను మద్దతు పలికానని లక్ష్మీనారాయణ అన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా కల్పించాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. జేడీతో భేటీలో జాతీయ గిరిజన ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కుంభా ఉదయ్ కుమార్, ఆప్ కన్వీనర్ పోతిన వెంకట రామారావు, ఆప్ నేత ఫణిరాజ్, ఎస్.వి.ఎస్.లక్ష్మీనారాయణ, ఎకనమిస్ట్ ఏకాంబరం, శర్మ, అంతిమ సంస్కార వేదిక చైర్మన్ పులుపుల సాయి తదితరులు పాల్గొన్నారు.

ORDER 21 RULE 64 CPC NOTICE
IN THE COURT OF THE PRL SENIOR CIVIL JUDGE GUDIVADA
EP 116/2017 in OS 229/2006

Between:-
Baktula Siva Nageswara Rao, S/o Venkateswara Rao, Hindu, aged about 47 years, Properties Door No.40-23-7, Phakirugudem, Labbipet Post, Vijayawada-10 ....DHR

And

Jasti Venkateswara Rao, S/o Jasti Satyanarayana, aged about 53 years, Hindu, Business, Door No.10/249-4, Kakatiya Nagar, Valivarthipadu panchayati Gudiwada. ...JDR

యీ నెంబరు EP లో JDR కు order 21 Rule 64cpc నోటీసు నిమిత్తం ది.03-01-2024 వ తేదీకు వాయిదా వున్నది. కనుక వాయిదా రోజు ఉదయం 10-30 గంulలకు JDR పై కోర్టు వారి యెదుట స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని యిందు మూలముగా మీకు తెలియజేయుటమైనది.

వాయిదా ది.03-01-2024
గుడివాడ
21-12-2023

టి.బైరాజు,
కె.వి.ప్రకాష్,
అడ్వకేట్సు, గుడివాడ.

మొదటిపేజీ తరువాయి

జన హృదయాలలో పదిలం... విజయవాడ ఆకాశవాణి కేంద్రం...

రామస్వామి, బాలాంత్రపు రజనీకాంతరావు, సత్యం శంకర మంచి, భారత, భాగవత కథలతో, వీనుల విందైన ఉచ్చారణతో శ్రోతల ఆదరాభిమానాలను చూరగొన్న ఉషశ్రీ, ఇంద్రగంటి శ్రీకాంత శర్మ, పన్నాల సుబ్రమణ్య భట్టు, తెన్నేటి హేమలత, జరుక్ శాస్త్రి, ప్రయాగ నరసింహశాస్త్రి, వింజమూరి శివ రామారావు, కూచిమంచి కుటుంబరావు, వింజమూరి లక్ష్మీ, శ్రీరంగం గోపాలరత్నం, నండూరి సుబ్బారావు వంటి ఆరితేరిన సంగీత సాహితీ స్రష్టలు, ద్రష్టలు విజయవాడ రేడియో కార్యక్రమాలను పండించారు, ప్రజలకు రేడియోను మరింత చేరువ చేశారు. ఇక పాత్రికేయ రంగంలో పురాణం సుబ్రమణ్య శర్మ, నండూరి రామమోహన రావు, తుర్లపాటి కుటుంబరావు వంటి పాత్రికేయ హేమాహేమీలు దేశ రాజకీయ, ఆర్థిక రంగాలపై ఎంతో విజ్ఞాన దాయకమైన విశ్లేషణలు చేశారు. ఇవన్నీ శ్రోతలకు రేడియో అందించిన, అందిస్తున్న మరపురాని కార్యక్రమాలు. 1948లో ఒక కిలో వాట్ శక్తితో పురుడు పోసుకున్న విజయవాడ ఆకాశవాణి కేంద్రం...1957 జనవరి 20న 20 కిలో వాట్ల మీడియం వేవ్ ట్రాన్స్‌మిటర్‌గా తన సాంకేతిక స్థాయిని పెంపొందించుకుంది. ఇంతింతై వటుడింతై అన్నట్లు ఆనాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ప్రారంభించిన 20 కిలో వాట్‌ల ట్రాన్స్‌మిటర్ తదనంతర కాలంలో వంద కిలోవాట్ల ప్రసార శక్తికి చేరుకుంది. విజయవాడ ఆకాశవాణి స్టూడియో ప్రాంగణంలోనే 1962లో ఒక కిలో వాట్ వివిధ భారతి ప్రసార కేంద్రం ప్రారంభమైంది. ఆ తరువాత 2020 జనవరి 15 నుండి 10 కిలో వాట్ల శక్తి సామర్థ్యంతో ఈ కేంద్రం సేవలు అందిస్తోంది. 2006 జులైలో ఒక కిలో వాట్ శక్తితో ఎఫ్ఎం రెయిన్‌బో కష్ణవేణి ఛానెల్ ప్రారంభమైంది. 2014లో 10 కిలోవాట్ ట్రాన్స్‌మిటర్‌గా ఎన్‌టిఆర్ జిల్లా కొండపల్లి పట్టణంలో తన స్థాయి పెంచుకుని ఎఫ్ఎం ప్రసారాలను కూడా ప్రసారం చేస్తూ శ్రోతలను మరింతగా ఆకర్షించింది. ప్రైమరీ, వివిధ భారతి, రెయిన్ బో కష్ణవేణి...ఇలా మూడు ట్రాన్స్‌మిషన్ లు, మూడు రికార్డింగ్ స్టూడియోలు, ఒక డబ్బింగ్, ఎడిటింగ్ రూం, ఒక కంట్రోల్ రూమ్, ఒక క్యాప్టివ్ ఎర్త్‌స్టేషన్‌లతో అధునాతన ప్రక్రియలను చొప్పించి జనరంజకమైన విభిన్న కార్యక్రమాలను, వార్తలను ప్రసారం చేస్తోంది. విజయవాడ ఆకాశవాణి స్టూడియో, కార్యాలయ కేంద్రాన్ని ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య స్మృతి చిహ్నంగా "పింగళి వెంకయ్య ఆకాశవాణి భవన్"గా నామకరణం చేసి ఆ మహనీయుని స్మతులను జన హదయాలలో పదిలం చేసింది. గుంటూరు జిల్లా నంబూరులో వంద కిలో వాట్ల హైపవర్ ట్రాన్స్‌మీటర్‌తో కూడా ప్రజలకు సమర్థంగా సేవలు అందిస్తోంది. సంగీతం, సాహిత్యం, నాటకం, ప్రముఖుల, నిష్ణాతుల ప్రసంగాలు...ఈవిధంగా వైవిధ్య భరితమైన కార్యక్రమాలతోపాటు శ్రోతల అభిరుచులకు అనుగుణంగా కార్యక్రమాలను ప్రసారం చేస్తున్న ఘనతను విజయవాడ ఆకాశవాణి కేంద్రం సొంతం చేసుకుంది. ఈ కేంద్రం రూపొందించిన కార్యక్రమాలు జాతీయ స్థాయీ పురస్కారాలను కైవసం చేసుకోవడం మరో విశేషం. 1973లో మొదటిసారిగా "నాక్ జపన్ ప్రైజ్"ను సాధించింది. అంతేకాదు 1974 నుండి 2016 వరకు 50కి పైగా ఆకాశవాణి వార్షిక పురస్కారాలు సాధించడం ఈ కేంద్రం ప్రతిభకు దర్పణంగా పేర్కొనవచ్చు. సాంకేతిక సామర్థ్యానికి గుర్తింపుగా జాతీయ స్థాయి పురస్కారాలను కూడా అందుకుంది. విజయవాడ కేంద్రం ప్రసారం చేస్తున్న "భక్తి రంజని" కార్యక్రమం ఒక్క దక్షిణాదిలోనేకాక ఉత్తరాదిలో కూడా ప్రాచుర్యం పొందడం చెప్పుకోదగిన మరో అంశం. ఈ విధంగా విజయవాడ ఆకాశవాణి కేంద్రం ఉన్నతికి సంస్థ లోపల, వెలుపల, ఎందరో, మరెందరో ప్రముఖులు కషి చేశారు, చేస్తున్నారు. వీరందరి మార్గ నిర్దేశనంలో మరిన్ని జనరంజకమైన కార్యక్రమాలను ఆకాశవాణి ప్రసారం చేస్తోంది.

పేద పిల్లలకు డిజిటల్ విద్య

సందర్భంగా కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బంటుమిల్లి ఎంపిపి వెలివిల చిన్నబాబు, జడ్‌పిటిసి సభ్యులు మలిశెట్టి వెంకటరమణ, వైస్ ఎంపిపి వడిమే చిన్నారిబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాలడుగు బాబురావు, వైసిపి బంటుమిల్లి మండల కన్వీనర్ సుజ్ఞానం మహేష్, తిరుమాని శ్రీనివాసరావు, రాజిబాబు, బొర్రా రమేష్, కమల్ బాషా, ఏకుల శివ, జయపురం శివ పాల్గొన్నారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు డీఈవో సీవీ రేణుక, వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్ తదితరులు విద్యార్థులకు ట్యాబ్‌లు అందించారు. కలెక్టర్ డిల్లీరావు విద్యార్థులతో ముచ్చటించి బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్ ట్యాబ్‌లపై వారికున్న అవగాహన స్థాయిని పరీక్షించారు. మెమరీ కార్డు, జీబీ, ర్యామ్ వంటి అంశాల గురించి అడిగారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు 1,064, రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 12,054 మొత్తం దాదాపు రూ. 23 కోట్లు విలువైన 13,118 ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రూ. 15,500 విలువగల బైజూస్ కంటెంట్‌తో పాటు దాదాపు రూ. 17,500 మార్కెట్ విలువగల ట్యాబ్‌లను అందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, స్థానిక కార్పొరేటర్ సాంబశివరావు, ఎంఈవో విజయలక్ష్మి పాల్గొన్నారు.

నోటీసు
మహారాజశ్రీ విజయవాడ ఐదవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No.319/2023 in O.S.No.485/2022

Between:
తాళ్ళ సత్యనారాయణరెడ్డి(వాది) ...పిటీషినర్
మరియు
1)రెంటపల్లి బాబు
2)కొపిల అన్నమ్మ (చనిపోయినది)
3)కొపిల శామ్యూల్ (ప్రపోజ్‌డ్ 3వ ప్రతివాది)
4)కొపిల బాబు (ప్రపోజ్‌డ్ 4వ ప్రతివాది)
...రెస్పాండెంట్స్

To,
1.కొపిల శామ్యూల్, తండ్రి కె.చార్లెస్, డోర్ నెం.791/B, బొగ్గులైను క్వార్టర్స్, లోకో కాలనీ, విజయవాడ-520001, యన్.టి.ఆర్ జిల్లా-**ఆర్.3**
2.కొపిల బాబు, తండ్రి కె.చార్లెస్, డోర్ నెం.791/B, బొగ్గులైను క్వార్టర్స్, లోకో కాలనీ, విజయవాడ-520001, యన్.టి.ఆర్ జిల్లా-**ఆర్.4**

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా-పై నంబరు గల దావాను వాది రెంటపల్లి బాబు మరియు మీ తల్లిగారి పై మనీ రికవరీ నిమిత్తం పై కోర్టులో దాఖలు చేసి యున్నారు. రెండవ ప్రతివాదిగా వున్న మీ తల్లిగారి మరణము అనంతరము మీరిరువురు వారసులైయున్నారు. మీ తల్లి గారి స్థానంలో మిమ్ములను 3,4 ప్రతివాదులుగా దావాలో చేర్చుటకు వాది 10 రోజులు ఆలస్యముతో పిటీషను(నెం.320/2023)పెట్టియున్నారు. సదరు ఆలస్యమును మన్నించాలని వాది పైనుదహరించిన పిటీషను దాఖలు చేయగా, ఎన్ని పర్యాయములు మీకు కోర్టుద్వారా నోటీసులు పంపిననూ మీరు తీసుకొనుటలేదనియూ, అందువలన ఈ ప్రకటన ద్వారా మీకు పైదావాలో మీహాజరు నిమిత్తం ది. 27-12-2023కు కోర్టువారు వాయిదా వేసి యున్నారు. పై తేదీన ఉదయం 10-30 గం.లకు మీరుగానీ, మీ తరపున న్యాయవాది గానీ పైకోర్టునందు హాజరుపడి పైనుదహరించిన పిటీషన్‌లో మీకు ఆక్షేపణలు ఏమైనా వున్నయెడల తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షములో విచారించి తగు ఉత్తర్వులు జారీ చేయబడునని ఇందుమూలముగా పత్రికా ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా:27-12-2023

ఇట్లు
కరిణి చంటిరాజు, బి.కాం.,బి.యల్.,
వాది తరపున న్యాయవాది, విజయవాడ.

నోటీసు
మహారాజశ్రీ విజయవాడ ఐదవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No.320/2023 in O.S.No.485/2022

Between:
తాళ్ళ సత్యనారాయణరెడ్డి(వాది) ...పిటీషినర్
మరియు
1)రెంటపల్లి బాబు
2)కొపిల అన్నమ్మ (చనిపోయినది)
3)కొపిల శామ్యూల్ (ప్రపోజ్‌డ్ 3వ ప్రతివాది)
4)కొపిల బాబు (ప్రపోజ్‌డ్ 4వ ప్రతివాది)
...రెస్పాండెంట్స్

To,
1.కొపిల శామ్యూల్, తండ్రి కె.చార్లెస్, డోర్ నెం.791/B, బొగ్గులైను క్వార్టర్స్, లోకో కాలనీ, విజయవాడ-520001, యన్.టి.ఆర్ జిల్లా-**ఆర్.3**
2.కొపిల బాబు, తండ్రి కె.చార్లెస్, డోర్ నెం.791/B, బొగ్గులైను క్వార్టర్స్, లోకో కాలనీ, విజయవాడ-520001, యన్.టి.ఆర్ జిల్లా-**ఆర్.4**

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా-పై నంబరు గల దావాను వాది రెంటపల్లి బాబు మరియు మీ తల్లిగారి పై మనీ రికవరీ నిమిత్తం పై కోర్టులో దాఖలు చేసి యున్నారు. రెండవ ప్రతివాదిగా వున్న మీ తల్లిగారి మరణము అనంతరము మీరిరువురు వారసులైయున్నారు. మీ తల్లి గారి స్థానంలో మిమ్ములను 3, 4 ప్రతివాదులుగా దావాలో చేర్చుటకు వాది పైనుదహరించిన పిటీషను దాఖలు చేయగా, ఎన్ని పర్యాయములు మీకు కోర్టుద్వారా నోటీసులు పంపిననూ మీరు తీసుకొనుటలేదనియూ, అందువలన ఈ ప్రకటన ద్వారా మీకు పైదావాలో మీహాజరు నిమిత్తం ది. 27-12-2023 కు కోర్టువారు వాయిదా వేసి యున్నారు. పై తేదీన ఉదయం 10-30 గం.లకు మీరుగానీ, మీ తరపున న్యాయవాది గానీ పైకోర్టు నందు హాజరుపడి పైనుదహరించిన పిటీషన్‌లో మీకు ఆక్షేపణలు ఏమైనా వున్నయెడల తెలుపు కొనవలసినది. లేని యెడల మీ పరోక్షములో విచారించి తగు ఉత్తర్వులు జారీ చేయబడునని ఇందుమూలముగా పత్రికా ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా:27-12-2023

ఇట్లు
కరిణి చంటిరాజు, బి.కాం.,బి.యల్.,
వాది తరపున న్యాయవాది, విజయవాడ.

అంగన్‌వాడీల నిరసనల హోరు


పామర్రులో...


తోట్లవల్లూరులో...


అవనిగడ్డలో...


పెదపారుపూడిలో...

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలక్టరేట్ ధర్నా చౌక్ వద్ద వద్ద చేస్తున్న సమ్మె 10వ రోజుకు చేరుకుంది. సమ్మె చేస్తున్న అంగన్ వాడి కార్యకర్తల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసిస్తూ గురువారం అంబేద్కర్ సర్కిల్ వద్ద మానవ నిర్వహించి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా సెక్టార్ కార్యదర్శి రెజీనా రాణి మాట్లాడారు. సిఐటియు జిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం, సిఐటియు మండల కార్యదర్శి సి హెచ్.జయ రావు లు సంఘీ భావం తెలిపారు. ఈ సమ్మె లో, లక్ష్మి, అంజలి, విజయశ్రీ , సీతారత్నం, రత్న కుమారి, సుజాత, సౌజన్య, స్వర్ణలత. పాల్గొన్నారు. **పెనమలూరు :** వైయస్సార్ తాడిగడప మున్సిపాలిటీ పోరంకి సుగాలి కాలనీ వద్ద ఉన్న అంగన్వాడి కేంద్రం వద్ద పోరంకి మేరీ మాత గుడి దగ్గర ఉన్న అంగన్వాడి కేంద్రం వద్ద. పెనమలూరు పల్లె పేట.అంగన్వాడి కేంద్రం వద్ద గర్భిణీలు, పిల్లలు పాల్గొని అంగన్‌వాడీలకు మద్దతు తెలిపారు. పెనమలూరు మండలం సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, పెనమలూరు మండలం ఐద్వా మహిళా సంఘం కార్యదర్శి. పుసులూరి పాతాళ లక్ష్మి, పెనమలూరు మండలం సిఐటి యు నాయకులు పోతులూరి శ్రీనివాసరావు, మున్సిపల్ కార్మికుల సిఐటయు నాయకురాలు వై సరళ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ప్రాజెక్టు ఏరియాలోని అంగన్వాడీ కార్యకర్తలు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మెకు జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు జనసేన నాయకులు సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పోలినాయుడు పాల్గొని అంగన్వాడి కార్యకర్తలకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, కటికల వసంత్, పార్టీ నాయకులు బచ్చు ప్రశాంత్, తుంగల నరేష్, తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. అంగన్వాడి వర్కర్ సీనియర్ నాయకులు నిర్మల జ్యోతి ఏ నాగమణి జి సుశీల కె పాములమ్మ విజయరాణి సుధారాణి రాణి తదితరుల తోపాటు పెద్ద సంఖ్యలు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి, మొవ్వ :** మొవ్వ సిడిపిఓ కార్యలయం ఎదుట అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న ఆందోళనకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్.పోలి నాయుడు సంఘీభావం తెలిపారు. సమ్మెకొనసాగింపులో భాగంగా అంగన్‌వాడీ సిబ్బంది ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.గోపాల కృష్ణ, సిఐటియు నాయకులు, కరీముల్లా తదితరులు సంఘీభావం తెలిపినవారిలో ఉన్నారు. అలాగే మొవ్వ మండలంలోని అవురుపూడి, పెదపూడి, నరసన్నపాలెం గ్రామాలలోని అంగన్‌వాడీ సెంటర్ల వద్ద తల్లిదండ్రులు, గర్భవతులు, బాలింతలు అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న సమ్మెకు సంఘీభావంగా కొద్దిసేపు నిరసన తెలిపారు. సిపిఎం పార్టీ నాయకలు శీలం నారాయణరావు, ఏనుగు శ్రీనివాసరావు, గోపి, మాగంటి జాన్సీ, గాజుల శ్రీనివాసరావు, అనీల్, వేణు, పాండు రంగారావు, భవన నిర్మాణ కార్మికులు కాకి రాజశేఖరలతోపాటు పలువురు స్థానీకులు నిరసనలో పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వద్ద వినూత్నంగా పొర్లుదండాలతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు తాడంకి నరేష్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు నళిని కుమారి, ఎం రేవతి, సెక్టార్ లీడర్ ఈ రమాదేవి, సిహెచ్ విజయలక్ష్మి, ఎం కనకరత్నం. సిఐటియు కష్ణా జిల్లా కమిటీ సభ్యులు నరేష్, యు త్రిమూర్తులు, ప్యూర్ మండల కార్యదర్శి బాలగంగాధర్ పాల్గొన్నారు. **పామర్రు:** అంగన్‌వాడీల దీక్షా శిబిరాన్ని పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ సందర్శించారు.ముఖ్యమంత్రికి దృష్టికి సమస్యలు తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పామర్రు పురవీధులలో భిక్షాటన చేశారు. ప్రాజెక్ట్ లీడర్ కే ఉమారాణి. సువర్ణ లత. రత్నశ్రీ.పద్మజ. జ్యోతి. పాల్గొన్నారు. **ప్రజాశక్తి- గన్నవరం :** గన్నవరం ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు దీక్షా శిబిరాన్ని ఆర్థిక విశ్లేషకులు గన్నె వెంకట్రావు ప్రారంభించారు. అంగన్వాడి సంఘం నాయకులు రమాదేవి నేతత్వం వహించారు. సిఐటియు నాయకులు కే. వెంకటేశ్వరరావు, బేతా శ్రీనివాసరావు, ఏఐటీయూసీ నాయకులు పెద్ద వాసుదేవరావు, జోషి సంఘీభావంగా పాల్గొన్నారు.అలాగే మాదాలవారిగూడెం, సూరంపల్లి అంగన్వాడి సెంటర్లో పిల్లల తల్లులు ,పిల్లలతో నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటపల్లి .రవి సిఐటియు గన్నవరం మండల నాయకులు బెజవాడ తాతబ్బాయి, టి.తిరపతయ్య పాల్గొన్నారు. అలాగే గన్నవరం మండలం పెద్దవరం శివారు రాజీవ్ కాలనీలో గురువారం అంగన్వాడీ కార్యాలయం వద్ద తల్లులు, పిల్లలు నిరసన వ్యక్తం చేశారు.**ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లి ప్రధాన వీధుల్లో బిక్షాటన చేసి నిరసన తెలియజేశారు. పెడన, బంటుమిల్లి,కృత్తివెన్ను మండలాల అంగన్వాడీ టీచర్స్ వర్కర్స్ పాల్గొన్నారు **ప్రజాశక్తి.చల్లపల్లి.** మండల పరిధిలోని మంగళాపురం ఒకటో నెంబర్ మండల కేంద్రంలోని నారాయణరావు నగర్ ఒకటో నెంబర్ 1 అంగన్వాడి కేంద్రాల వద్ద తల్లులు పిల్లలు గర్భవతులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సమ్మె కు సిఐటియు మండల అధ్యక్షుడు మహమ్మద్ కర్రిముల్లా మద్దతు తెలిపారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** ఈదుల మద్దాలి గ్రామంలో అంగన్వాడి సెంటర్ వద్ద సిపిఎం మండల కార్యదర్శి ఉప్పలపాటి అనూష ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ పిల్లల తల్లిదండ్రులు సిహెచ్ నాగపావని, ఆర్ శ్రీదివ్య, సిహెచ్ నాగేంద్రమ్మ ,సిహెచ్ మరియమ్మ, పాల్గొన్నారు. **ప్రజాశక్తి కోడూరు :** కోడూరులోని వివర్స్ కాలనీలో గల అంగన్వాడి కేంద్రం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో పిల్లలు, వారి తల్లులు, గర్భవతులు, బాలింతలు గురువారం నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం పార్టీ నాయకులు పోలాబత్తిన మోహన్ రావు, అవుల బసవయ్య తదితరులు పాల్గొన్నారు .**ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** మండలం లోని తోట్ల వల్లూరు, కళాసమాలపల్లి, వల్లూరు పాలెం,రొయ్యూరు తదితర గ్రామాల్లోని అంగన్వాడి వర్కర్లకు మద్దతుగా సిపిఎం నాయకులు మద్దతు తెలిపారు. మండల కార్యదర్శి సేలం ప్రకాష్ రావు, యోసేపు, అంబటి శ్రీను తదితర గ్రామంలోని మహిళలు అంగన్వాడి కేంద్రాల వద్ద మద్దతు తెలిపారు. **ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడ పట్టణంలోని చెంచుపేట అంగన్వాడి సెంటర్ వద్ద పిల్లలతల్లులు, స్థానిక ప్రజలతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలియజేశారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పవన్ కుమార్, సిపిఎం పార్టీ గుడివాడ పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి, బివి ఆరుణ, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీసు

ప్రజాశక్తి-ఉయ్యూరు : మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇచ్చి ఉద్యోగభద్రత కల్పించడంతో పాటు సమస్యలు పరిష్కరించి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న తదితర డిమాండ్ల సాధనకు ఈనెల 26 నుంచి సమ్మెచేస్తున్నట్లు సీఐటీయు నాయకులు రాజేశ్ తెలిపారు. ఈసందర్భంగా గురువారం నగరపంచాయతీ కమిషనర్ పి వెంకటేశ్వరరావు ను కార్మికులతో కలసి సమ్మెనోటీసు అందజేశారు. **పెనమలూరు :** వైయస్సార్ తాడిగడప మున్సిపాలిటీ సిఐ టీయు కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసును మున్సిపల్ అధికారి విజయలక్ష్మికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పెనమలూరు మండలం కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, వైఎస్ఆర్ తాడిగడప సిఐటియు మున్సిపాలిటీ అధ్యక్షురాలు వై సరళ , తాడిగడప సిఐటియు మున్సిపాలిటీ కోశాధికారి సప్పవరపు రత్నకర్ణ, తాడిగడప మున్సిపాలిటీ సిఐటి యు నాయకులు వెంకటరెడ్డి, దుర్గారావు, పోతులూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంత పేద ప్రజలకు (24ఐ7) అందుబాటులో ఉంటూ నిరంతరం వైద్యసేవలు అందిస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైం స్కేలు అమలు చేయకుండా, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్స్ ఫరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం, వైద్యారోగ్యశాఖ ఉన్నతస్థాయి అధికారులు ధగా చేయడాన్ని నిరసిస్తూ ఈ నెల 26,27నభవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం చేయుటకు రాష్ట్ర కమిటి నిర్ణయించిందని ఎన్ హెచ్ ఎం, కృష్ణా జిల్లా జె ఏ సి,చైర్మన్ చిట్టూరి ప్రవీణ్ కుమార్ తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, వైద్యారోగ్యశాఖ ఉన్నతస్థాయి అధికారులు స్పందించి నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల డిమాండ్స్ పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

కొడాలి వ్యాఖ్యలకు వెనిగండ్ల ఖండన


మాట్లాడుతున్న వెనిగండ్ల రాము

ప్రజాశక్తి-గుడివాడ : యువగళం సభకు ప్రజల నీరాజనాలు చూసి కొడాలి నాని ఆయనకు తెలిసిన లారీ భాషను మాట్లాడు తున్నారని నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము మండిపడ్డారు. గురువారం రాజేంద్ర నగర్‌లోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెనిగండ్ల మాట్లాడుతూ కొడాలి నాని వ్యాఖ్యలు చూస్తుంటే యువగళంకు వచ్చిన ప్రజలను చూసి మతిభ్రమించినట్లు మాట్లాడుతున్నారన్నారు. గుడివాడలో ఈసారి వైసిపి సీటు ఉందో లేదో తెలియని కొడాలి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారన్నారు. ఈసారి గుడివాడ ప్రజలు మాయలో పడే రోజులు పోయా యన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణా ధ్యక్షులు రాంబాబు, జనసేన ఇన్‌ఛార్జి బూరగడ్డ శ్రీకాంత్, తుమ్మలపల్లి సర్పంచ్ రాధాకృష్ణ, తదితర టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలి : ఎంపి

ప్రజాశక్తి-ఉయ్యూరు : ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే వారికి మెరుగైన వైద్యసేవలందించాలని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి వైద్యులకు సూచించారు, ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో రూ. నాబార్డ్ నిధులు రూ.3.40 కోట్లతో నూతనంగా నిర్మించిన భవనాన్ని గురువారం ఎమ్మెల్యే కేపీ సారథితో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య, వైద్యానికి రాష్ట్రప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వవైద్యలల్లో ఆ దు నాతన వైద్యపరికరాల ఏర్పటుకు సీఎస్ఆర్ నిధులు కేటాయిస్తున్నట్టు పేర్కొన్నారు. వైద్యశాల అభివద్ధి కమిటీ చైర్మన్ జంపాన కొండలరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీసీహెచ్ శశికిరణ్, కేడీసీసీబ్యాంకు చైర్ పర్సన్ టి పద్మావతి, ఏఎంసీ చైర్మన్ వ ల్లభనేని వెంకటేశ్వరరావు, సీడీసీ చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, ఉయ్యూరు చై ర్మన్ వి సత్యనారాయణ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో కెకెఆర్ గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుడివాడ : ఈనెల 17న అమరావతిలో జరిగిన ఇంటర్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో గుడివాడ డా॥ కెకెఆర్ గౌతమ్ విద్యార్థులు వివిధ కేటగిరీలలో విజయం సాధించి బంగారు, వెండి పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్స్ సత్యారామ్, లక్ష్మీ ప్రసాద్, జ్యోతి, జబ్రీనాలు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు బి జశ్వంత్, బి భువనేశ్వర్ చౌదరి, టి అక్షయ్‌కుమార్, కె వేదశ్రీకుమార్‌లు ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారన్నారు. ఆర్ త్రిదార్ధ ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకం సాధించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు, కోచ్ ఎన్ వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పలువురు అభినందించారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలపరిషత్ కార్యా లయంలో మండలంలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమానికి ని గన్నవరం మండలపరిషత్ అధ్యక్షులు అనగాని రవి ముఖ్య అతిథిగా హాజరై ట్యాబ్‌ల పంపిణీ చేశారు. మండల విద్యాశాఖాధికారి కొండా రవికుమార్, జెడ్.పి.టి.సి అన్నవరపు ఎలిజబెత్ రాణి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల:** పమిడిముక్కల మండలం లోని పమిడముక్కల, తాడంకి, కంపిలేశ్వరం ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, పమిడిముక్కల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవ నారాయణ, కపిలేశ్వరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు గంజల సీతారామయ్య, కొడమంచిలి మహేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** ఉంగుటూరు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు బైజూస్ ట్యాబులను ఎంపీపీ వడ్లమూడి సరోజినీ దేవి పంపిణీ చేశారు. ఎంపిడిఓ శేషగిరిరావు, మండల విద్యాశాఖ అధికారి 2 జె సాంబశివరావు, హై స్కూల్ ప్రధానోపాధ్యాయిని అనిత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఘంటసాల :** ఘంటసాలలోని మహాత్మా గాంధీ జడ్పీ హై స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న 79 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు చేతుల మీదుగా బై జ్యూస్ కంటెంట్ గల ట్యాబ్ లు పంపిణీ చేశారు. మండలం మొత్తం 214 ట్యాబులు వచ్చినట్లు ఎంఈఓ -2 మోమిన్ తెలిపారు. ఎంఈఓ -2 మోమిన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ వేమూరి రజని కుమారి, ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మెన్ వేమూరి వెంకట్రావు, జడ్పీటీసీ తుమ్మల మురళీకష్ణ, సర్పంచ్ బి.వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.**ప్రజాశక్తి-అవనిగడ్డ :** ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద గురువారం ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. దివి మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ ది డ్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

ఇంధన పొదుపుపై విద్యార్థుల ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న కళాశాల యాజమాన్యం, విద్యార్థులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వన్‌టౌన్ కొత్తపేటలో గల పొట్టి శ్రీరాములు చలవది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల (అటానమస్)లో ఈ.ఈ.ఈ., ఐ.ఈ.ఐ మరియు ఐ.ఈ.ఈ.ఈ. వారి సౌజన్యంతో ఎనర్జీ కన్జర్వేషన్ వారోత్సవాలలో భాగంగా గురువారం ఇంధన పొదుపుపై ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భాగంగా విద్యార్థులు ఇంధన పొదుపుపై విస్తృతంగా ప్రచారంచేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. జె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఉపయోగపడుతుందని, మనం శ్రమించాలంటే శక్తి ఎలా అవసరమో ఏ వస్తువు ఆ పనిచేయాలన్నా దానికి తగిన ఇంధనం కావాలన్నారు. విద్యుత్, గ్యాస్, పెట్రోల్, డీజిల్ లాంటి ఇంధన వనరులు మనకు రోజువారీ అవసరమని తెలిపారు. ఇంధనాన్ని ఎక్కువగా వాడడంవల్ల పర్యావరణం దెబ్బతింటుందన్నారు. నిత్యం మనిషి జీవన గమనంలో చిన్నచిన్న జాగ్రత్తలు పాటిస్తే ఇంధనాన్ని పొదుపు చేయడంతోపాటు మానవ మనుగడకు దోహదం చేసినట్టే వాహనాలు, వంట గ్యాస్ వినియోగదారులు, గృహాల్లో విద్యుత్ వాడకంలో మెళకువలు పాటించాలన్నారు. దీంతో ఇంధనం పొదుపు చేసినట్టే కాకుండా ఖర్చు తగ్గించుకున్నట్లవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ పి. లక్ష్మణ స్వామి, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎ. పతాంజలి శాస్త్రి, ఈఈఈ విభాగాధిపతి ఎ. శేఖర్ సునీల్, ఈ.ఈ.ఈ. విభాగ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


ఏర్పాట్లపై పరిశీలన చేస్తున్న డిసిపి విశాల్ గున్ని,అధికారులు

భవానీ దీక్షల విరమణ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో 2024 జనవరి 3వ తేదీ నుండి 7 వరకు నిర్వహించు భవానీ దీక్షా విరమణలు పురస్కరించుకొని గురువారం డీసీపీ విశాల్ గున్ని మరియు బందం ఆలయ కార్యనిర్వాహణాధికారి కెఎస్ రామరావుతో కలిసి అమ్మవారి దర్శనార్థం విచ్చేయు భక్తుల సౌకర్యార్థం దేవస్థానం వారు చేస్తున్న ఏర్పాట్లను ఇంజినీరింగ్ సిబ్బందితో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. దేవస్థానం వారు చేస్తున్న ఏర్పాట్లను గురించి చర్చించారు. ఇందులో భాగంగా భక్తుల సౌకర్యార్థం కొండపైన, కొండ క్రింద క్యూ లైన్ ఏర్పాట్లు, కొబ్బరి కాయ కొట్టు ప్రదేశం, ఇరుముడి పాయింట్లు, హోమ గుండాల ఏర్పాటు, ప్రసాదం కౌంటర్లు, అన్నదానం ఏర్పాట్లు తదితర ప్రదేశాల వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ లింగం రమాదేవి, నగర పశ్చిమ ఏసిపి డా. కె. హనుమంతరావు, సౌత్ ఏసీపీ రవికిరణ్, సిఐ సురేష్ రెడ్డి, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.


కరాటేలో కేబీఎన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-వన్‌టౌన్ : కేబీఎన్ కళాశాల కరాటే ఉచిత శిక్షణా కేంద్రం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచి పలు బహుమతులను సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు తెలిపారు. ఈ సందర్భంగా కరాటేలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం గురువారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపల్ నారాయణరావు మాట్లాడుతూ తమ కళాశాల రెండు దశాబ్దాలుగా బయట విద్యార్థినులకు, ఇతర పాఠశాల చిన్నారులకు ఉచితంగా కరాటే శిక్షణా కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల బ్రహ్మం షితో రి కరాటే అకాడమీ ఆధ్వర్యంలో 14వ నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ -2023 పోటీలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ పోటీలకు తమ కరాటే కోచింగ్ సెంటర్ విద్యార్థులు హాజరై పలు బహుమతులను సాధించినట్లు తెలిపారు. బాలికల కటా విభాగంలో ఎం బాలసరస్వతి ప్రథమ స్థానం, జూనియర్ బాలికల వివిధ కలర్ బెల్ట్ కేటగిరిల్లో హెచ్ తేజస్వి, హెచ్ సాహితీ, జీ దర్శిత తతీయ స్థానాల్లో నిలిచారని పేర్కొన్నారు. అదేవిధంగా బాలుర కటా విభాగంలో ఎం. చరణ్‌తేజ ద్వితీయ, కే. హర్షిత తతీయ స్థానాలను కైవసం చేసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన కరాటే ఇన్‌స్ట్రక్టర్ జీ వరలక్ష్మిదేవిని కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు తదితరులు అభినందించినట్లు పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం. వెంకటేశ్వ రరావు, పీఎల్ రమేష్ పాల్గొన్నారు.

నందిగామ మెకానిక్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులుగా వెంకటయ్య, బాజీ

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ మెకానిక్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. నందిగామ పాత బస్టాండ్ యూనియన్ కార్యాలయం లో కమిటీ ఎన్నికలు జరిగాయి. నందిగామ మెకానిక్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గా నీలం వెంకటయ్య, కార్యదర్శిగా పఠాన్ బాజీ, ఉపాధ్యక్షులుగా షేక్ ఖాజా,కోశాధికారిగా పులగం చార్లెస్, సహాయ కార్యదర్శిగా కొనకాల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. కమిటీ సభ్యులు గా వడ్డమూడి శ్రీధర్, పాలేటి బ్రహ్మం, నీలం హరి, మత్తి బాజీ, కొండిశెట్టి అప్పారావు, షేక్ నన్నేసాహేబ్, సురోజు నరేష్ బాబు, నాగుల్ మీరా, జాఫర్ లు ఎన్నికైనారు. నందిగామ లో ఆటో నగర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



ప్రజాశక్తి-చందర్లపాడు : కౌలు రైతుల సంఘం చందర్లపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మిర్చి రైతులకు కూడా పంట నష్టపరిహారం అందజేయాలని మరియు ఈ క్రాపు నమోదు గానీ వరి రైతులకు తుఫాను వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేయాలని కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం చందర్లపాడు మండలం చింతలపాడు గ్రామ సచివాలయం కార్యదర్శికి రైతు సంఘం, కౌలు రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం మండల కమిటీ సభ్యులు మన్నేపల్లి శ్రీనివాసరావు, ముసలపల్లి వెంకటేశ్వరరావు,చీర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు


నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణ శివారు ఆర్‌ఎస్ గార్డెన్స్ నందు నందిగామ నియోజకవర్గ దైవ సేవకుల సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ లు పాల్గొన్నారు. తమ మాతమూర్తి కస్తాల మరియమ్మ జ్ఞాపకార్థం దైవ సేవకులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ ప్రజలను ప్రేమించే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనను ఆశీర్వదించాలని కోరారు. క్రైస్తవుల మేలు కోసం పనిచేస్తున్న జగనన్న ప్రభుత్వానికి క్రైస్తవులంతా అండగా ఉండాలన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 1500 మంది దైవ సేవకుల కుటుంబాలకు నూతన వస్త్రాలను అందజేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. దైవ సేవకులు ఏడిబి ప్రసాద్, జివి ప్రసాదరావు, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షులు బొక్కా జార్జి ముల్లర్, పాల్ శంకర్ రెడ్డి, హనోక్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రెండో రోజూ సమగ్రశిక్ష కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె


సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సమగ్ర శిక్షా లో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను విద్యా శాఖలో విలీనం చేసి, రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్రశిక్షా కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (జెఎసి)కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగులు కృష్ణా జిల్లా కలక్టరేట్ ధర్నా చౌక్ లో చేస్తున్న నిరవధిక సమ్మె గురువారానికి రెండవ రోజు కి చేరుకుంది. ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్షులు పి. పోతు రాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు పాదయాత్రలో జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం తమకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. హామీ ఇచ్చి నాలుగున్నర ఏళ్ల అవుతున్న ఇప్పటి వరకు అమలు చేయలేదని దీంతో సమ్మె చేపట్టాల్సి వచ్చిందన్నారు. సంఘ ప్రధాన కార్యదర్శి ఎస్.శివ నాగరాజు, సంఘ కోశాధికారి ఎం.ప్రశాంతి,తో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పలుచోట్ల జగన్ జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న తాతినేని పద్మావతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి జన్మదినోత్సవ వేడుకలు గురువారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా కెడిసిసి బ్యాంకు చైర్మన్ తాతినేని పద్మావతి కేక్ కట్‌చేసి , ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డి అన్ని రంగాలనూ అభివృద్ధి చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో బ్యాంకు జనరల్ మేనేజర్ ఎన్.రంగబాబు, డిప్యూటీ జనరల్ మేనేజర్ కె.శ్రీనివాసులు, సేల్స్ ఆఫీసర్ బుచ్చయ్య చౌదరి, చీఫ్ మేనేజర్ రాంబాబు, వివిధ బ్రాంచి మేనేజర్లు, బ్రాంచ్ స్టాఫ్, సొసైటీ స్టాఫ్ పాల్గొన్నారు. ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం పశ్చిమ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 51వ డివిజన్‌లో వివిఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ రుహుల్లా పాల్గొని ముందుగా కేక్ కట్ చేసి అనంతరం డివిజన్లోని శానిటేషన్ సిబ్బందికి దుస్తుల పంపిణీ చేశారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ళ విద్యాధరరావు, 51వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు, బూత్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజాశక్తి - రెడ్డిగూడెం: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బలగాని తిరుపతిరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రక్త దాన కార్యక్రమం జరిగింది. ప్రజాశక్తి అజిత్‌సింగ్‌నగర్ : విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రజాశక్తి - తిరువూరు : తిరు వూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి ఆధ్వర్యంలో స్థానిక బైపాస్ రోడ్డు తన కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్.శీలం నాగ నర్సిరెడ్డి, తిరువూరు నగర పంచాయతీ చైర్పర్సన్ కస్తూరి బాయి, ఎంపీపీ బద్దల భారతి, కౌన్సిలర్లు, సర్పంచులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో యువజన నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు పలువురు నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.ప్రజాశక్తి- వత్సవాయి : మండల కేంద్రమైన వత్సవాయి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన వేడుకల్లో ఎంఎల్ఎ సామినేని ఉదయభాను పాల్గొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నేతలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల లో పట్టణ వైసిపి అధ్యక్షుడు, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 30 కేజీల కేక్ ను ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ కటింగ్ చేశారు. అనంతరం భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బషీర్, సొసైటీ అధ్యక్షుడు కాలవ పెదబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ మాడుగుల శంకర్, ఎంపిటిసి లు వేమా రోజా రమణి తదితరులు పాల్గొన్నారు.ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లోని గాంధీ విగ్రహం దగ్గర జోగి రాము ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు కేక్ కట్ చేసి పంచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడపాటి నాగిరెడ్డి ఇబ్రహీంపట్నం మాజీ కన్వీనర్ కోమటి కోటేశ్వరరావు, పాల్గొన్నారు.